శ్రీ. V. సాయన్న గారికి

పావురాలు



[కవితా సంకలనం]

— రుద్రవరం

'పావురాలు'

(కవితా సంపుటం)

కవి

రుద్రవరం ఎల్లయ్య

సాదర ప్రేమతో శ్రీ V. సాయన్న గారికి

తెలుగు విశ్వవిద్యాలయం

వారి

ఆర్థిక సహాయంతో

ముద్రితం

1994-1995

ప్రతులకు

(సాయమ్మ నిలయం)

రుద్రవరం ఎల్లయ్య

ఇంటి నంబర్. 17-83/2,

హుస్నాబాద్, (పోస్టు)

కరీంనగర్, (జిల్లా)

P.No. 505 467



'పావురాలు'

కవి

వరం

(కవితాసంపుటి)

ప్రథమ ముద్రణ :- మే 1995

మొదటి ప్రతులు :- 1,000

ప్రచురణ కర్త :- రుద్రవరం ఎల్లయ్య

ముద్రణ :

మల్లికార్జున ప్రింటర్స్

ఆఫీస్ రోడ్, హుస్నాబాద్,

కరీంనగర్ (జిల్లా)

P.No. 505 467

Phone : 206

వెల. రూ.లు 10-00



అవతారిక

జీవిత యాత్రలో నేనొక్క బాటసారిని అమ్మమ్మ గడిప హాయమ్మ వాటిలో ఉగ్గుపాలతో బుద్ధులు చేర్పినాను అనాటి కట్టుబాట్లు కాదని నెలనెల ఒత్తెము తురుక అయ్యవారి కిచ్చి పెద్ద బాలశిక్ష వరకు చదువు నేర్పించింది అప్పటికి ప్రభుత్వ పాఠశాలలు ప్రతి గ్రామానికి వచ్చిన శుభ దినములు మొదలైనవి. అనాటి బడుగు పిల్లలకు ఎండిన ఎముకలకు సంజీవి తగిలి నట్లయింది.

పట్టుదంతో పాఠ్య పుస్తకములు చదువడమే కాదు పుస్తకాలు మంచివి చదవటం నా హాబీ! నాటకాలు వేయడం నా వయసులోని మోజు! తీరిక దొరికి నప్పుడు వ్రాయటం నా రివాజు! నా మొదటి కవితా సంపుటం "రిజర్వేషన్ లెందుకు?" "పావురాలు" నా రెండవ కావ్యం! తెలుగు విశ్వ విద్యాలయం వారు పరిశీలించి ముద్రణ కొరకు ఆర్థిక సహాయం అందించినారు! వారికి నా కృతజ్ఞతలు!

"నా పావురాలు" గురించి ఒకె మాట చెప్పదలుచు కొంటున్నాను. "దేవుడె నాదేశం-ప్రజలే నాప్రాణం" నేటి దేశ పరిస్థితికి, దేశంలోని సమస్యలకు స్పందించినాను. స్పందించటం మానవ సహజం నేను కవిగా స్పందించినాను.

అతిస్వార్థ పరుల, మత మౌఢ్యుల, కుల మూర్ఖుల వరకట్న హత్యల స్త్రీలకు జరిగె అన్యాయముల పేదల స్థితిగతుల, ఉన్నవి ఉన్నట్టుగా కనబడుచు న్న సంఘ స్థితి గతుల "పావురాలు" జేసి ఎగుర వేసినాను.

కులమతం పట్టింపుల వారు నిజం గ్రహించాలని కోరుచున్నాను. పీటల మీద అందాల పెండ్లి కుమారులు నెలలు తిరగకుండనే ఎంత భయంకరంగా తయారగుచున్నారో తమను తాము అర్థం చేసుకొనుటకు "నా పావురాల" ముద్దిడు కావాలని ఆశించుచున్నాను.

మత గ్రంథాలంటే నాకు చాల గౌరవం! వాటిని నేను శ్రద్ధగా పఠిస్తాను. కాని స్త్రీలకు న్యాయం గురించి ఇంత కూడా వ్రాయలేదు అని నిర్భయంగా "పావురాలు" ఎగురవేసినాను.

విద్యను గురించి, విద్యార్థుల గురించి, 'ప్రేమను-ప్రేమసామ్రాజ్యం' గురించి, త్యాగం, 'శాంతి అహింసల' గురించి "పావురాలు" ఎగురవేసినాను విద్యార్థులు, ప్రేమ జీవులు, త్యాగ ధనులు, "శాంతి–అహింస" వాదులు నా "పావురాలు"ను అక్కున చేర్చుకుంటారని ఆశిస్తున్నాను.

నా కవితా క్షేత్రంలో మంచి పంటనే "పావురాలు" పండించినాను. "నా దేశ ధర్మ క్షేత్రంలో" ధర్మేతరము లుండ రాదనేదే నా కవితా ద్యేయం! ఆదరణతో చదివి పంపిస్తారని ఆశిస్తున్నాను, నేను గోలుటకు, మీ సలహామృతం!

మీ కవి

వరం

తెలుగు విశ్వ విద్యాలయం

ఆచార్య పేర్వారం జగన్నాథం
M.A Ph.D.
వైస్ చాన్స్‌లర్

హైదరాబాద్
10-5-1995

ఒకమాట

కవి మిత్రుడు శ్రీ రుద్రవరం ఎల్లయ్య గారు రచించిన "పావురాలు" అనే కవితా సంపుటిని చదివి ఎంతో ఆనందించినాను. ఆయన లోక హితమును కోరి జనామోద కరమైన కవితా రచన చేసినాడు ఆయన దృష్టి అంతా మానవ శ్రేయస్సు మంచి తనాన్ని ప్రోత్సహించడం చెడును ఎండగట్టడం ఆయన కవితా ధర్మం,

ఆయనలో పుష్కలమైన కవితావేశం ఉన్నది సంఘ సేవా పరాయణతపై దృష్టి యున్నది

శ్రీ ఎల్లయ్య గారు ఇంకా మంచి కావ్యాలు రచించి ఇతోధికంగా సాహిత్య సేవ చేయాలని నా ఆకాంక్ష

భగవంతుడు ఆయన్ని ముందుకు నడిపించుగాక

సం॥

-ఆచార్య పేర్వారం జగన్నాథం

దేశిని చిన్న మల్లయ్య

శాసన సభ్యులు

ఇందుర్తి నియోజక వర్గము

24-01-1995

"పాఠ్య పుస్తకములలో చేర్చగల కావ్యం"

శ్రీ ఎల్లయ్య ఉపాధ్యాయులు గారు నాకు చాలా కాలము నుండి తెలియును. వారి "పావురాలు" కవితా సంపుటి పరిశీలించాక "రిజర్వేషన్ లెందుకు?" అను సంపుటం కన్న చాలా బాగుగా ఉన్నది. ఈ సందర్భముగా సంతోషముతో వారిని అభినందించినాను.

ప్రజల జీవన సమస్యలకు సంబంధించిన కావ్యం. ఇది ప్రతి కవితా గేయం అనుభవ జ్ఞానంతో కూర్చబడినది నేటి సమకాలిన సమస్యలను ఎంతో ఉదాత్తమైన భావాలతో రంగరించి పండితులకు యేకాక భాష జ్ఞానమున్న సామాన్య ప్రజానికానికి అర్ధమగు నట్లు వ్రాసి నందుకు వీరిని నా మనస్పూర్తిగా అభినందిస్తున్నాను.

అన్ని మతాలవారు, కులాలవారు, స్త్రీలు, పురుషులు, విద్యార్ధులు రాజకీయ నాయకులు, అందరు చదువవల్సిన మంచి పుస్తకము! 'పావురాలు' అను వీరి కావ్యంలో రాజకీయం. రావనీతి, లౌకికం, లోకజ్ఞానం, శాంతి, అహింస, ప్రజాసేవ భావం, దేశభక్తి లాంటి అనేక ప్రజరంజకమైన విషయములు పుష్కలంగా ఉన్నవి దేశభక్తి ప్రజాసేవ వీరి కవితా ధర్మం!

నేటి యువతకు ఆధర్మభావాలు తెలియజేసే మంచి గ్రంధం! ప్రభుత్వమువారు వీలైనంత త్వరలో స్కూల్ పిల్లలకు కాలేజి యువతకు పాఠ్య పుస్తకముల ద్వారా చదివించే అవకాశం కల్పించితే మంచిదని నా ప్రగాఢ ఉద్దేశమును వెలుబుచ్చడానికి సంతోషిస్తున్నాను.

కవి మిత్రుడు ఎల్లయ్య గారు ఆయురారోగ్యములు కలిగి సాహితి క్షేత్రంలో మంచి కృషి వలుడు కాగలరని ఆశిస్తున్నాను.

సం॥

-దేశిని చిన్న మల్లయ్య

మాతంగి నర్సయ్య
మాజి మంత్రి మాజి M.L.A
అధ్యక్షులు
రామగుండం నోటిఫై ఏరియా కమిటి
కరీంనగర్ జిల్లా

రామగుండం
26-01-1995

ఇతర భాషలలోకి

నా చిన్ననాటి మిత్రుడు శ్రీ రుద్రవరం ఎల్లయ్య గారు కవిత చేసిన "పావురాలు" 'అను గేయ సంపుటం' అదిఅంతయు సత్యం శాంతి, అహింస భూత దయ, దేశభక్తి కలిగి దేశసేవ చేయాలనె చక్కని సందేశము కలిగి ఉంది.

కులమత వర్ణ వర్గ శ్రామిక ప్రజల కష్టనష్ట దుఃఖ బరితమైన బ్రతుకును గురించి వ్రాయకపోయిన మిత్రుడు ఎల్లయ్య గారు పేదల బాధితుల శ్రేయస్సును ప్రధానంగా కోరినారు. స్త్రీలకు జరుగుచున్న అన్యాయములను వారిపై జరుగు చున్న వరకట్న ఘోరదుష్టత్వమును మరి దురాచారములను తెలిపిన విధానము బాగుంది. ప్రేమను, విద్యను, త్యాగ మును గురించిన తెలియ పరిచిన విషయములు చదువరులను చాలా వరకు జాగృతం చేయగలవు. ఇంత మంచి పుస్తకం ఇతర బాషలలోకి అనువదిం పబడి, అశేష ప్రజానికం మెప్పు పొందగలదని భావిస్తు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగు విశ్వ విద్యాలయం వారిని అభినందిస్తున్నాను.

మిత్రుడు శ్రీ రుద్రవరం ఎల్లయ్య గారికి, వారి కుటుంబమునకు దేవుడు ఆయురారోగ్యము లివ్వాలని ప్రార్థిస్తు, మరిన్ని మంచి పుస్తకములు వ్రాసి ప్రజలకు మంచి చేసి, దేశ సేవలో రాణించాలని ఆశిస్తు ఎల్లయ్య గారిని మనసార అభినందిస్తున్నాను.

శ్రేయోభిలాషి
-మాతంగి నర్సయ్య

సుద్దాల దేవయ్య
(మాజీ అధ్యక్షులు)
జి.ప్ర.ప. కరీంనగర్
M.L.A. నేరెళ్ల కరీంనగర్ జిల్లా

కరీంనగర్
24-01-1995

అభ్యుదయవాది

కవి శ్రీ రుద్రవరం ఎల్లయ్య గారు అభ్యుదయ భావాలతో దేశభక్తిని నింపి ప్రజాసేవ దృక్పథముతో ప్రజలకు అర్థమయ్యే సరళ భాషలో వంద కుపైగా వ్రాయబడిన గేయాలనుబట్టి అభినందనీయులు వీరి మొదటి గేయ సంపుటం "రిజర్వేషన్ లెందుకు?'' అనునది దళితుల స్థితిగతులు తెలిపేది అయితే వీరి "పావురాలు" అను గేయ సంపుటం మానవులందరి మంచి చెడ్డలను గుర్తుజేస్తు దేశభక్తి కలిగి మానవసేవ చేయాలనె చక్కని సందేశ మిస్తుంది.

"పావురాలు" అను ఈగేయ సంపుటం అచ్చువేయుట కొరకు తెలుగు విశ్వవిద్యాలయము వారు రెండువేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం శ్రీ ఎల్లయ్యగారి యొక్క సంస్కారాన్ని, భాష సంపత్తిని, తెలియజేస్తుంది.

ఈ సంపుటం ఎనిమిది పర్వములుగా ఉంది దేశ చరిత్ర సాంఘిక స్థితి, నేటి పరిస్థితులు, స్త్రీలకు జరుగుచున్న అన్యాయములు, విద్యాస్థితి, విద్యావలన లాభములు, నీతి అహింస, శాంతి మొదలగు అనేక అంశముల గురించి తెలిపిన తీరు చూస్తె ఇతని కలం ఒక ప్రత్యేక ఒరవడి కలిగి ఉంది అనె భావన కలుగు తుంది!

అనాటి వేమన, నిన్నటి జాషువ, నేటి భీమన్నలవలె సాహితి రంగం లో కవి ఎల్లయ్య గారు బాసిల్లగలరని ఆశిస్తూ, వీరికి ఆయురారోగ్యములు కలిగుండాలని నా హార్థిక శుభాకాంక్షలు అందజేస్తున్నాను.

సం॥
-సుద్దాల దేవయ్య

జి. రాజేశం గౌడ్
M A., LL B.
చైర్మన్ జిల్లా పరిషత్
కరీంనగర్.

కరీంనగర్.
01-05-1995

రుద్రవరం ఎల్లయ్య గారి యొక్క "పావురాలు" అను కవితా సంపుటి వెలువడుచున్న సందర్భముగా వారిని అభినందించుచున్నాను.

వీరు నేటి, సామాజిక రుగ్మతలను వెలికి తీసి కుల, మత సాంఘీక దురాచారాలను ఎండగట్టిన విధానము ఎంతో ముదావహము.

సామాజములో ఆర్థిక, అసమానతల మూలంగా అణచి వేయబడిన పేద ప్రజానీక శ్రేయస్సు కోరడం, వారి సువిశాల మనసతత్వానికి నిదర్శనం.

కవి, కవిగా బ్రతకాలంటే ఇలాంటి సామాజిక స్పృహతో రాసిన నాడే మానవ జాతి మనుగడకు ప్రయోజనం చేకూరుతుంది.

ఇలాగే మీ యొక్క సాహితీ కార్యక్రమములు కలకాలము నిలవాలని ఆకాంక్షిస్తూ.

సం॥
— **జి. రాజేశం గౌడ్**

Ch. వెంకట నర్సయ్య
గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు
జి.ప్ర.ప.సె. పాఠశాల (బాలురు)
హుస్నాబాద్ P.O. కరీంనగర్ (జిల్లా)

హుస్నాబాద్
13-04-1995

దోహద పడగలదు

పది సంవత్సరముల నుండి నాతో కలిసి పని చేసిన ఉపాధ్యాయ మిత్రుడు శ్రీ రుద్రవరం ఎల్లయ్య గారు రచించిన "పావురాలు" అను గేయ సంపుటిని పరిశీలించిన పిదప చాలా బాగుంది. అని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను.

సరళ భాషలో సామాన్యులకు అర్థమగునట్లు ఉన్నప్పటికి మేధావులు ఆలోచించునట్టి విషయము లెన్నో ఉన్నవి. నేటి సమాజములోని ప్రతి విషయమును జీర్ణించుకొని, దాదాపు ప్రతి సమస్యను పాఠకులకు యెత్తి చూపినారు. దేశభక్తి భరితమైన బాధ్యతను శాంతి సందేశముగా గుర్తు చేసిన వీరి కవిత ఒరవడి కొనియాడదగినది. వీరి కృషిని గుర్తించిన తెలుగు విశ్వవిద్యాలయం వారు, పుస్తకముద్రణకు రెండువేల రూపాయలు ఆర్థిక సహాయము చేయడము చాల ముదావహము!

వీరి "పావురాలు" మానవ సమాజానికి ఎంతైన దోహద పడగలవని ఆశిస్తూ, ఉపాధ్యాయ సోదరుడు ఆయురారోగ్యములు కలిగి ఉండాలని ఆశీర్వదిస్తు, మరిన్ని మంచి రచనలు చేసి వెలుగొందాలని ఆశిస్తున్నాను.

సం॥
-Ch. వెంకట నర్సయ్య

యం. చందర్ రావు
ప్రధానోపాధ్యాయులు
జి.ప్ర.ప.సె. పాఠశాల (బాలికలు)
హుస్నాబాద్ P.O. కరీంనగర్ జిల్లా

హుస్నాబాద్
13-4-1995

కనువిప్పు

మా పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేయుచున్న మిత్రులు శ్రీ రుద్రవరం ఎల్లయ్య గారి యొక్క గేయ సంపుటం "పావురాలు" ముద్రిత మవుచున్న సందర్భమున వారికి నా ఆశీస్సులు తెలియజేయుచున్నాను. తెలుగు విశ్వ విద్యాలయమువారు "పావురాలు" ముద్రించుట కొరకు మాపాఠశాల ఎల్లయ్య గారికి రెండువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినందుకు మాపాఠశాల పక్షమున తెలుగు విశ్వ విద్యాలయము వారికి కృతజ్ఞతలు.

'పావురాలు' అని పేరు గలిగిన ఈ కవిత సంపుటములోని ప్రతి గేయము సరళభాషలో మధురముగా ఉన్నప్పటికిప్రతి గేయము ఎంతోలోతైన భావము కలిగి ఉన్నవి, సమాజములోని దురాచారములను ఎత్తిచూపిన పద్ధతిలో ఉన్న వారికి కనువిప్పు కలిగించేదిగా ఉంది ఈగేయ సంపుటం!

మిత్రులు శ్రీ రుద్రవరం ఎల్లయ్యగారు ఆయురారోగ్యములు కలిగుండి సాహితి క్షేత్రములో మరిన్ని కవితలు సృష్టించి ఉన్నతశ్రేణి కవియై వర్ధిల్లాలని ఆశీర్వదిస్తున్నాను.

సం॥
యం. చందర్ రావు

ఆరెల్లి లక్ష్మయ్య
U.D.C.
అన్నారం P O కరీంనగర్ జిల్లా

కరీంనగర్.
05-05-1995

కవి పరిచయము

రుద్రవరం ఎల్లయ్య నాకు అనుంగు సోదరుడు వీరి కుటుంబ సభ్యుల పిదప వీరికి అంతరంగిక ఆత్మీయున్ని వీరి సుఖ-దుఃఖములు కష్ట-నష్టములు నాకు తెలియకుండ ఉండవు. వారి "పావురాలు" అచ్చు కానున్న విషయం తెలిపి, "పరిచయం" వ్రాయి అంటు "అల్టిమేటమ్" జారి చేసిండు.

వారి కవిత సంపుటికి "పావురాలు" అని పేరు పెట్టుటయే ఎంతో బాగుంది ఉధాత్తమైన దృక్పధంతో విశాల భావాలతో "పావురాలు" సృష్టించబడినవి. ప్రతి గేయం ఎంతో మహనీయం-ఎంతో మనోహరం ఎంతో మధురము అని మీకు పరిచయం చేయనేల? తినబోయే వారికి రుచిని గురించి చెప్పటం అంత బాగుండదేమో! వేమనగారు ఆనాటి పరిస్థితులను యెత్తి చూపినట్టు, నిప్పులాంటి నిజాల్ని చెప్పినట్టు, నేడు ఎల్లన్న కవితలు ఉన్నవి, అంటె అతిశయోక్తి ఇను మంతలేదు విజ్ఞులు విశాల హృదయులు ఈ విషయాన్ని కాదు అనలేరు!

కవి ఎల్లయ్యగారి పరిచయము చాల క్లుప్తముగా ముగించదలిచితిని!

వీరి జన్మస్థలం బోమ్మకల్ గ్రామము, సైదాపూర్ మండలం ఏడు నెలల పసివాడుగా ఉన్నప్పుడు తల్లి అకాల మరణం! రాయికల్ గ్రామము సైదాపూర్ మండలం వాస్తవ్యురాలు అమమ్మ గడిప సాయమ్మ పోషణలో పెరిగినాడు! చాలకిష్టపడి చదివించింది కష్టపడినాడు! సాయమ్మ చాల పట్టుదల గలది, నా మనమన్ని పంతుల్ని తప్ప మరేమి చేయనన్నది. బడి పంతుల్ని చేసింది. అతన్ని శాసించింది చక్కగా నడిపించి.

విద్యా విషయములు

రాయికల్-బొమ్మకల్ గ్రామములో నాలుగవ తరగతి వరకు
భీమదేవరపల్లి-ముల్కనూర్‌లో 5 నుండి HSC వరకు
SGBT హుజురాబాద్‌లో

కరీంనగర్‌లో PUC కాలేజిమ్యాగ్జిన్‌లో వీరి అకువచ్చులైట్ నవలికా హైలైట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తు BA డిగ్రీ పొందిరి
B Ed మహబూబ్‌నగర్ జిల్లాలో!

వీరు పనిచేసిన పాఠశాలలు

1965 సం॥ కాళేశ్వరం యూనిట్‌లో ప్రథమ నియామకం.
1967-74 వరకు UPS మహాదేవపూర్
1974-77 వరకు ZP స్కూల్ ఉప్పల్-కమలాపూర్
1977-84 వరకు ZP స్కూల్ వంగర-భీమదేవరపల్లి
1984-92 వరకు ZP స్కూల్ హుస్నాబాద్ 1991 మే 15న ఎన్నికల ప్రమాదంలో ఘోర ప్రమాదం జరిగింది. ఆరు నెలలు చికిత్సపొంది కోలు కోగలిగిరి.

1992 నుండి ప్రస్తుతం ZP స్కూల్ హుస్నాబాద్ (బాలికలు) వీరు ఎక్కడైన అంకితబావంతో పనిచేసిరి నా విద్యార్థులే నా న్యాయమూర్తులు అంటాడు.

కష్ట సుఖములు అనుభవించిన కర్మయోగి, కవి రచయిత, వక్త, నటుడు. ఏకాపాత్రాభినయంతో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచేశాడు. ఆడ మగ వేషములేసి ఆనందింప జేసెవాడు

"భయ, స్వార్థాలను జయించిన వారె నిజమైన మానవులు మానవులంత మంచివారైతే భూతలమే స్వర్గం" అంటాడు. కవిగా నేను పుట్టలేదు కాని కవి-కవిగా జీవించాలంటే. వేమనవలె నిప్పులాంటి నిజాలు చెప్పాలి అని అంటాడు.

అన్నగారికి భార్య, నలుగురు కుమార్తెలు, కుమారుడు. ఇద్దరు అల్లుళ్ళు, మనుమరాలు కూడా ఉంది! వీరందరికి దేవుడు ఐశ్వర్యము, ఆయురారోగ్యము ఉన్నాలి అని దేవున్ని ప్రార్థిస్తున్నాను.

సం॥
-ఆరెల్లి లక్ష్మయ్య

కృతజ్ఞతలు

నేని కావ్యం రచించుటకు అసలు బ్రతికి ఉండుటకు ఆరోగ్యముగా ఉండుటకు ప్రధాన కారకులు డాక్టర్ P. విజయచందర్ రెడ్డి (ఆర్థో) MGM వరంగల్ గారికి ముందుగా నా కృతజ్ఞతలు. 1991 మే 15 నుండి ఆరు నెలలు సుధీర్ఘ వైద్య మహోప కారములు. నిత్యము దను గం చిరు నవ్వుతో చేసిరి వారికినాపై గలిగిన జాలి, సౌదరప్రేమ, వారి స్వచ్ఛంధ, సేవలు, నేనేమిచ్చి తీర్చుకోలేను కేవలం కృతజ్ఞతలు తప్ప!

ఇదే సమయంలో డాక్టర్ లక్ష్మినారాయణ సర్జన్ MGM వరంగల్ గారు కూడా నిత్యము చిరునవ్వుతో పలుకరించి ఆరోగ్యపరిస్థితి తెలుసుకొని మనోదైర్యం కలిగించే వారు వీరికి నా కృతజ్ఞతలు.

1991 మే 15 సాయంత్రం డ్యూటిలో ఉన్న ఇద్దరు జూనియరు యువ డాక్టర్లు నా సమీప బంధువులు వారే నన్ను ఆసుపత్రిలో జైన్‌చేసి కొనిరి. అతి ప్రమాద కరమైనస్థితి ఎర్పడి నప్పుడు అర్ధరాత్రి నుండి అరుణోదయం వరకు దగ్గరుండి కాపాడిరి, వీరికి నా కృతజ్ఞతలు.
డాక్టర్, సముద్రాల శ్రీనివాసు మొగిలిపాలెము
డాక్టర్, బొల్లింపల్లి బాబురావు గట్ల నర్సింగాపూర్

ఇంకా. నా బావ మరుదులు (మేన కూడా) ఆత్మీయులు. బావలు తమ్ముళ్లు, సోదరి మణులు, బంధువులు, మిత్రులు ఎందరో అందరికి నా కృతజ్ఞతలు.

అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీ బన్వర్‌లాల్ IAS గారికి సుద్ధాల దేవయ్య ZP అధ్యక్షులు (అప్పటి) గారికి నా హుస్నాబాద్ మండల ఉపాధ్యాయులందరికి నా కృతజ్ఞతలు.

ప్రత్యేకముగా ఈ క్రింది ఉపాధ్యాయులకు మిత్రులకు

సర్వశ్రీ Ch. వెంకటనర్సయ్య ప్ర. ఉ. (బాలురు) హుస్నాబాద్.

M. చందర్‌రావు ,, (బాలికలు) ,,

K. విశ్వనాథం S.A. (బాలురు) ,,

S. సత్యనారాయణ హిం.ప. ,, ,,

P. నారాయణరెడ్డి ప్ర ఉ గట్లనర్సింగాపూర్, భీమదేవరపల్లి

B. వెంకటరెడ్డి ,, కొత్తపల్లి ,,

P. రాజయ్య హి.ప. బాలురు హుస్నాబాద్

S. వెంకటరాజం స.ఉ ,, ,,

S. మోహన్‌రెడ్డి ,, ,, ,,

M. బాల మల్లయ్య ,, బాలికలు ,,

K. చంద్రయ్య S A. ,, ,,

Ch. రమణయ్య తె.ప. ఇందుర్తి, చిగురుమామిడి

S. మల్లేశం, A. దేవేందర్ సాహితి మిత్రులు హుస్నాబాద్

అమూల్య అభిప్రాయములు తెలియ చేసిన మహనీయులకు

కృతజ్ఞతలు

సర్వశ్రీ పేర్వారం జగన్నాథం MA.Phd తె.వి. విద్యాలయం Hyd.

దేశిని చిన్న మల్లయ్య MLA ఇందుర్తి

సుద్దాల దేవయ్య MLA నేరెళ్ళ

G రాజేశం గౌడ్ అధ్యక్షులు కరీంనగర్

మాతంగి నర్సయ్య అధ్యక్షులు R.N.A C రామగుండం

Ch. వెంకట నర్సయ్య HM ZPSS హుస్నాబాద్ (బాలురు)

M. చందర్ రావు HM ZPSS హుస్నాబాద్ (బాలికలు)

A, లక్ష్మయ్య UDC అన్నారం, కరీంనగర్

మరియు మిత్రులు శ్రేయోభిలాషులు

సర్వశ్రీ S. చంద్రయ్య M.D.O హుస్నాబాద్

V. తిరుమలయ్య సర్పంచ్ హుస్నాబాద్

వెల్పుల దేవయ్య, S భూమయ్య, వార్డన్

బావ M. మధుసూధన్ M.A B.Ed వరంగల్

తమ్ముడు R. రాజమోహన్‌రావు UDC వరంగల్

M. రాజయ్య HM, భీ.వ.

M. చంద్రమౌళి (టీ) వంగర

M. చొక్కయ్య (టీ) కొత్తపల్లి భీ.వ.

R. సంజీవ బొమ్మకల్

ఇతర బంధు మిత్రులకు

ముద్రణకు ఆర్థిక సహాయం చేసిన తెలుగు విశ్వ విద్యాలయం Hyderabad వారందరికి కృతజ్ఞతలు సాహితీ సహకారము అందించిన శ్రీ K. విశ్వనాథం SA, శ్రీ పొరండ్ల సత్యనారాయణ M.A తె.ప. ముఖ చిత్రం అలంకరించిన డ్రాయింగ్ టీచర్ శ్రీ M. కనకయ్య పుస్తకము అంధముగా ముద్రించిన మల్లికార్జున ప్రింటర్స్ హుస్నాబాద్ గారలకు నా హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు.

సం॥

రుద్రవరం ఎల్లయ్య

"పావురాలు"

విషయ సూచిక

ముఖచిత్ర అలంకరణ మొగిలిపాక కనుకయ్య

అంకితం

"పావురాలు" ద్వార సమాజానికి
నేనందించిన సందేశానికి
ప్రతిస్పందించి, నా రచనకొక
సార్థకతను చేకూర్చు
చైతన్య....మూర్తులకు

సం॥
రుద్రవరం ఎల్లయ్య



వరం

'పావురాలు'

(గేయ సంపుటి)

ఆది పర్వము

ఎవ్వరి వాడను కాను
ఎల్లరు నా వారే!
కలిమి బలిమి లేదు
కలదు సత్యమొక్కటే!

ఎవ్వరిని కాదు ఎంచి మించి
ఎల్లరుల తప్పు ఒప్పు లెంచి
మార్పునొంది వారు మాన్యులై
ప్రజలకు మేలు జేయ చేసితిని

అన్న తమ్ములారా
అక్క చెల్లెలారా
'పావురాలు' జేతి
ఆశీస్సు లివ్వండి!

దేనినైన నమ్మువారు ఆనాటి వారు
సత్యం తెలుసుకొను వారు నేటివారు
చాల సత్యములను "పావురాలు" జేసి
వదులు చున్నాను విశ్వతీరాందాక!

'పావురాలు'

వరం

మానవాళి శ్రేయస్సు నేను కోరుతూ
మానవాళి మంచి చెడ్డ గుర్తు జేతు
మలిచిన నా "కవిత పావురాలు"
సర్వజన సమ్మతమై ఎల్లప్పుడెగురు!

దేవుడు లేడు నిజం ఏ బొమ్మయందు చూడ,
కల్లలెరుగని వాని కనులందె గలడు.
మహాత్ముడెవ్వరని వెతికి జూడకు,
నిస్వార్థ పరుడవైతె నీవే మహాత్ముడవు!

ఆస్థి పాస్థులు లేనివాడే బుద్ధుడు
స్వార్థమింత లేనివాడె సర్వేశుండు
అందరి స్నేహం చేసినవాడే మహాత్ముడు
జన సేవ చేసి చూపినవాడె యేసుక్రీస్తు!

వేదమంటె ఇతరుల నీవలె జూచుకొనుటె,
గీత యంటె వరుల నీవలె బ్రతుకనిచ్చుటె,
మతమంటె నీవు మానవత్వము కలిగుండుటె,
పూజంటె మానవులందరిసి గౌరవించుటె!

వరం

సత్యము నీవై బ్రతుకుము
ధర్మము నీవై జీవించుము
న్యాయము నీవై మెలుగుము
అప్పుడు నీవు అందరి దైవము!

శ్రామిక జీవియె కర్మయోగి
జన సేవకుడె వేదమూర్తి
భేదములేనివాడె బ్రహ్మణుడు
స్వార్థ మింత లేని వాడె సర్వేశుండు!

మన సమాజానికి ఏయిడ్స్ రోగము లాంటివి కులములు
ఆర్థిక సమానత్వానికి ఏయిడ్స్ రోగము లాంటిది ఫ్యూడలీజము
దేశ ఖ్యాతికి, ప్రగతికి ఏయిడ్స్ రోగము లాంటిది అతి స్వార్థము
కట్టు బాటు లేని కామమే ఏయిడ్స్ రోగము ప్రజలకు!

మాదిగలు అనుభవించుచున్న నీచ నికృష్టములు
మాలలు పడుచున్న పేదరికపు నీచ బాధలు
కుల వృత్తుల, అడవి జాతుల, వారి కష్టములు
ఆది నుండి అగ్ర కులాల వారి ధమన నీతియే!

ఉన్నవారికి స్వార్థ రోగము
లేని వారికి లేని రోగము
దేశమందు నాడి నుండి నేవ్వరు
కుదర్చలేని ఫ్యూడలీజపు రోగము!

నేటి పర్వము

స్వార్థముతో చెడె నేటి సమాజమంత
హత్యలతో తడిచె నేడు దేశమంత
రేప్‌లతో ప్రతి స్థలము పాపమయ్యే
వేదభూమి నేడు వేధన భూమిఅయ్యే!

మనకు నేడున్న ప్రజా స్వామ్యము
ప్రపంచ దేశాల మెప్పుకై కాదు
మన దేశములోని ప్రతి ఒక్కరు
సర్వసములై బ్రతుకుటకే!

నేటి కెందుకు కూటికి గతిలేని
మురికి వాడలు మేడల మధ్యన
నేటి కెందుకు ఊరి బయట
గాంధి, ఇందిర కాలనీలు!

ఆనాడు చచ్చిన జంతువులను ఎత్తివేసి
చర్మశుద్ధి జేసి చెప్పులు కుంటి బొంధ శోడి,
ఊరి వాడ పూశ్చినందుకు, మాధిగ నీచులైరి
నిచ్చన మెట్ల కులములందు క్రిందై నల్లు చుండిరి!

'పావురాలు'

దేశానికి నేడు చుట్టున ఉంచుము
నేతాజీ, అల్లూరి సీతరాములను
మన దేశము నిండుగ పెంచుము
వేమన్న, బ్రహ్మ నాయుడులను!

క్రైస్తవులంత ఏసుక్రీస్తులైతే
ముస్లీములంత మహమ్మదులైతే
హిందూవులంత బ్రహ్మనాయుడులైతే
ఈ భూకల మిప్పుడు సాంక్షాత్తు స్వర్గమే!

కుల వ్యవస్థ మత వ్యవస్థ వర్ణ వ్యవస్థ
వరకట్నములు మరి లంచగొండి తనము
తాగుడు, జూదము, పేకాట, వ్యభిచారము
మాని కారెందుకు మూర్ఖులంత సుబుద్ధులు!

అయ్య, అవ్వల కోరికలకు పుట్టినాము,
యేదో చావస్తే చెల్లి పోయేడి వారము
చావు పుట్టుకలకు లేనట్టి భేదములు
మూర్ఖ జనుల కెందుకు, కుల మతములు!

'పావురాలు'

వరం

విస్తరించకున్ననేమి మత భావాలు
విశాలము కావలె ప్రజా హృదయాలు
పెరగవల్సింది కాదు, కుల మత మౌఢ్యము
వ్యాప్తి చెందవల్సింది, మంచి మానవత్వమే!

వాడ వాడల కల్లు కుండలు
వీధిన వీధిన బ్రాండి షాపులు
గల్లి గల్లికి షారాబు కొట్టులు
దేశమందు నేడవి నీతి మనుష్యులు!

నకలు, నాణేములతో పొందిరి పట్టా లెందరో
మత్తు మంధులతో ఆటలతో గెలిసిరెందరో
దొంగ నోట్లతో, దోపిడిలతో దొరలై రెందరో
కష్టించి జీవిత గమ్య మందు గణతికెక్కు!

అంధాల జాబిల్లిపై కాలు మోపిన
మానవుడు చాల విజ్ఞాన వంతుడు
కాని, స్వార్థం, చెడుతనం, స్వంత నీతి, వీడి,
పరోపకారము, దేశ సేవ చేయుడేల

'పావురాలు'

వరం

ఎలుకల పిల్లలను తిను వెంగళప్పలకు
ఏందుకు లేవు భయంకరమైన వ్యాధులు?
విటమిను హార్లిక్స్. తిని మేడలలో పెరిగి
సౌఖ్యాలను అనుభవించు వారికి రోగలెన్నో నేడు!

సూర్యుని వేడి కిరణాలు శ్రమ జీవికి తగులుటచే
లోని మైల చమటై శరీర రంధ్రముల నుండి గారుటచే
స్థూల ఆహారం ఒంటబట్టి ప్రేవులు రోజు ఖాళీ అవుటచే
శ్రమ జీవులను దరి జేర, రోగాలు భీతుల్లు చున్నావెమో!

హార్లిక్స్ తిని కారులో కాన్వెంట్ కెళ్లు
ఘోర బాబు లున్న దేశ మందున నేడు
ముద్దికి మద్ది లాగులతో యెంగిలీస్తాలు
కుక్కల్లి, నాకి బ్రతుకు పాట్టెగాళ్ళున్నారు!

మిక్కిలి కష్టపడి కట్టెలను అమ్మి
గొడ్డుకారము గడు కంబలి తిను
నీకు పేదలకు తెలుసు బువ్వ రుచి
దొరబాబులం కేమి తెలుసు బువ్వ రుచి!

‘హా పు రా లు’

జ్ఞాన పర్వము

అన్ని సేవల కన్న స్వయం సేవ మిన్న
అన్ని వ్రతముల కన్న మౌన వ్రతం మిన్న
అన్ని ధనముల కన్న విద్య ధనము మిన్న
అన్ని విద్యల కన్న జ్ఞాన విద్యా మిన్న!

వయస్సు నెవ్వరినైన తొందర జేయు
యవ్వనము తియ్యని బాధకు గురి జేయు
స్త్రీ పురుష పక్ష పాతము లేదు యవ్వనానికి
బ్రహ్మ చర్య వ్రత మొక్కటె రక్షించు మనల!

అందరొక్క రీతి అవ్వ అయ్యలకే
అవతరించితి మవని జనుల మంత
అందరేదో రీతి నంతరించు వారమే
అందరవుదు మెట్టి భేదము లేక మట్టి!

నీ అజ్ఞానము నీ మీద పసుల స్వార్థము
నీ పేదతనానికి, నీ బాధలకు కారణము
సోమరి తన విడి పరి శ్రమించుము!

‘పావురాలు’

నీ నమ్మకము నీ ఆశలు వమ్ములైన,
నిరాశ జెంది, నీరు కారకుము
నరులు చేయు నట్టి పను లన్నియు
సిద్ధించని ఆశల నెర వేర్చు కొనుటకే!

అధర సుధ కన్న మిన్న అమృతం లేదు.
కన్న పిల్లల కన్న మిన్న నీకు ప్రియులు లేరు
పంచ సూత్రం కన్న మిన్న పర మౌషధం లేదు
నిస్వార్థ పరుల కన్న మిన్న నిజ దైవము లేదు!

వాటరు ప్రూఫ్‌లు మరి ఫైర్ ప్రూఫ్‌లు
పాయిజన్ ప్రూఫ్‌లు బుల్లెట్ ప్రూఫ్‌లు
ప్రూఫ్ లెన్ని వచ్చిన, రాలేదు డెత్తు ప్రూఫ్
చావు తప్పని నరులారా, నీతి ప్రూఫేయఁడీ!

ఉండగా నీవు జేయుము, జనులకు మంచి మేలు
కొంట బోగ నీ చేతులను బయట బెట్టు మను,
బోంగ నిన్ను జూసి జనుల త తెలుసు కొందురు
మంచి చెడ్డలు తప్ప, కొంట బోమేమి వెంటయనీ

వర్గం

సభా పర్వము

ప్రతి ఒక్కరు అందరి మేలు కొరకు
అందరు ప్రతి ఒక్కరి మేలు కొరకు
దీక్షతో శ్రమించి తమ బాధ్యతలు
నిర్వహించిన ఫల మగు ప్రజా స్వామ్యం!

మన స్వార్థపు హోద దర్జాలు విడిచి
మన రాజ్యాంగపు చట్టములకు లోబడి
ప్రజా స్వామ్యపు బాట నందు సాగాలి నేడు
మన మింకా ప్రగతి పథము ఖ్యాతి జెందా!

క్యాథలిక్ మతస్థుడు వాల్టెరు సంస్కర్త,
సహపంక్తి పెట్టిన బ్రహ్మ నాయుడు సంస్కర్త,
సన్యాసియై సత్యాలు చెప్పిన వేమన సంస్కర్త,
రాజ బోగాలు వీడిన బుద్ధుడు గొప్ప సంస్కర్త!

ఏసువై పరుల కొరకెక్కు సిలువ
మహమ్మద్ వై చాటుము సోదరత్వము
బుద్ధుడవై సర్వమును వదులుకొనుము
ప్రపంచ ప్రజలకు అవుదువు దేవుడవు!

పేద ప్రజల జీవితము
కాకుండుటకు దుర్బరము
చేయు చున్నది ప్రభుత్వము
ఘన ప్రమాణముల కృషి!

గాంధీ తెచ్చిన రాజ్య మందుము గాని
బ్రాండి సార కల్లు లెంత మాని తిమి
అందరొక్కటెయని నోటితో అందుము గాని
ఉంచితి మెందుకు ఊరి బయట కాలనీల నింకా!

మనము జేసే విశేష కృషి యంత
మన భౌతిక సుఖముల కొరకె!
మన జీవిత అవసారాలను తీర్చేది,
ప్రకృతి సంపద పేదల శ్రమయే!

ప్రపంచ కార్మిక కర్షకులంత
ఈశ్వర, ఏసు అల్లాల హాస్తాలు
సంపదలన్ని శ్రామికులిచ్చు వరాలు
మనము చేతులు జాపు బిక్షగాళ్ళమే!

'పావురాలు'

వరం

వృత్తి ఉద్యోగ వ్యాపారమంటేమిటి?
శ్రమించి డబ్బు సంపాదించటమేగా!
మనకు పని గౌరవము తెలిసి ఉంటే
పాకి పనియు, పరి పాలనము చేయు టొక్కటే!

బ్రాహ్మణులకు కుల గౌరవము,
రావు రెడ్డిలకు ఆస్థి పాస్తులు,
యస్సీ, యస్టీ బీసీలకు రిజర్వేషండ్లు
లేని దెవ్వరికి, రిజర్వేషండ్లు నేడు!

సమాజములోని సంఘటనలన్ని
ఉట్టుటీ అల్ప కారణాలవి కావు
అన్యోన్య, న్యాయ ధర్మాలు చేడి నట్టివి
ఆ పావ. పరిహారమే ఈ రిజర్వేషండ్లు!

మండుతున్న బూడిద కుప్పల క్రింద
మాడుతున్న యస్సీ, యస్టీ, బీసీ లంత
తమ సంకెళ్ళు తెంపుకోకుండ ఉండి
బాగు పడుటకే వారికీ రిజర్వేషండ్లు!

'పా వు రా లు'

వరం

పాత రోత మాదిగలు తెల్లంగుంటే
చాకలి మంగళి, ఎరుకలు, వొడ్డె
చేతి వృత్తుల బీసేలు మెరుగైతే
ఘాట్ల కిందేసి దొరలు మరియు చంద్రీ!

కులకుల్లు మత కొచ్చ లెందుకు?
ఎక్కువ తక్కువ తేడా లెందుకు?
రిజర్వేషండ్ల గొడవ లెందుకు?
ఆస్థి, అందరికి సమమైతె మంచిది!

వశిష్టుడు, మాదిగ కన్యను, కృష్ణుడు జాంబవతిని
వెంకన్న బీబి నాంచారిని, ఖులి కుతుబ్ షా భాగ్యమ్మను
ఇందిర ఫిరోజిని, పరిణయ మాది తెల్పిరంద రొక్కటని
ఎక్కువ తక్కువ కులములు ఎవ్వరిపి కావు, అందరొక్కటే!

మాదిగ మాలలు బీసీలు మురికి వాడల వారు
ఫూట్ ఫాత్ మీద బ్రతికె, రోగులు, బిక్షగాళ్ళ
యెంగిలి, ఇస్త్రాలు నాకి బ్రతికె పొట్టె గాళ్ళుండిరి,
కాశ్మీరము నుండి కన్యాకుమారి వరకు నేడేం?

'పావురాలు'

వరం

స్త్రీ పర్వము

రామాయణము నందు అగ్ని ప్రవేశము
భారతము నందు వస్త్రాపహరణము
మధ్యయుగములో సతి సహగమనము
నేడు, వరకట్న హత్యలు. స్త్రీకేనాడు న్యాయం?

కట్నము నేడిచ్చి మొగున్ని కొనుక్కొని
అతని చేతిలో పాత మవడం లేదా
అడుగులకు మడుగు లొత్తి స్త్రీలు
జీవితమంత బానిసలై బ్రతుక, స్వాతంత్ర్యమేది?

ఒక రాత్రి ఒక స్త్రీ నీతో ఉంటానని,
వెల ఇమ్మంటే వెలయాలి అన్నావు
జీవితమంత నీతో ఉండానని వచ్చె
ఆమెను కట్నమడిగె, నిన్నేమనాలి?

వరుని వాళ్ళంత వ్యాపారులు
వధువు వాళ్ళంత బేరగాళ్ళు
పెండ్లి సంతలో యువకులంత
అంగడి ఎద్దుం కన్న హీనమే!

'పావురాలు'

వివాహ విధానము ఈనాడు వ్యాపారమయ్యె
కట్నబేరం కుదిరితె వరుడు దక్కుచుండె,
డబ్బు స్తోమతం కక్కుర్తి ధనహోదాలే కాని,
ప్రేమకు తావులేదు, కన్యాలకు విలువ లేదు!

వరకట్న దురాచారాన్ని అనౌచిత్యాన్ని
వరకట్న నీచాన్ని అభిమాన రహిత్యాన్ని
సహించ లొల్లక ప్రతిఘటించుచు కన్యలు
పెండ్లి వ్యవస్థ నేవగించి విప్లవింతురెమో!

మొగాడి ప్రేమ గాలానికి తెలివి లేక చిక్కి
మొగాడిని నమ్మేసి ప్రేమ గోతిలోకి దిగి
జీవితాన్ని నాశనము చేసుకొనె వెర్రి వాడు గాదు
మేటిమైన ధిర వనితలె ఈనాటి ఆడ పిల్లలు!

తాము మొగవార మెంతో అడవారు అంతె నంటు
ఆడ సొమ్ము కమ్ముడు పోయె నీచులం కామంటు
కొందరు యువకులు అడుగ కూడిరి వరకట్నము
అభ్యుదయ భావములు గల మహా నీయులే వీరు!

'పావురాలు'

అమ్మాయి పేరు చక్కనైన మరి రూపు చక్కనైన
డిగ్రీలు కలిగి ఉద్యోగము చేయుచున్నను
కట్నము మోజున పడి కొందరు యువకులు
చచ్చే త వరకు చాలు నంత, అడుగు చుండిరీ!

వరకట్నములు, వరకట్న హత్యలు
ఆడపిల్లల యెడ సాగి పోవుచునుండ
ఆడ పిల్లలు పుట్ట గానే కాదు కడుపు నందు
కని పెట్టి భృణ హత్య చేసి చంపె పాడు కాల మచ్చే!

హక్కులు లేక బాధ్యతలు గలది భార్య
హార్ధిక, ఆర్ధిక స్వాతంత్ర్యము నేనిది భార్య
కాపల కుక్క ఇంటికి, వంట మనిషి భార్య
రాత్రి సానిది అను, మూర్ఖ భర్త లుండిరి నేడు!

ఇంటి యందు హీనముగా బానిసల జేసి బాధింతురు
వెంటేనుకొని నాగరీక వేశములో త్రిప్పు కొందురు
స్వంత కార్యములకై భార్యలను ప్రణంగ పరులకు బెట్టి
కొందరు, ఆడవారిని ఇట్లు ఆట బొమ్మను జేయు చుండిరి

'పావురాలు'

వరం

ఇంట సీత సావిత్రి బయట సినీ తారవలె నుండు,
కట్టుకో ఆచీర పెట్టుకో ఈ పూలు, అని అందురు,
హీనము, మానము తీసి తిడుతు, కొట్టి నవ్వు మందురు
చిత్రహింసలు బెట్టెదురు కొందరు షాడిష్టు భర్తలు!

జన్మము నిచ్చిన తల్లిని
సర్వమర్పించిన భార్యను
తో బుట్టిన సోదరీలను
జంపు పిచ్చి. బుచ్చులుండిరీ!

వరకట్నములు నేడు ఆ చారములయ్యె
వరకట్న హత్యలు చేయుట అలవాటయ్యె,
పాపపు రేపులు చేయుట పరిపాటి అయ్యె
ఈ కాలమందు స్త్రీ జన్మ పాప మయ్యె!

ప్రియముగా బిలిచి ఆప్యాయంగా చేతులేసి,
మేలు జేతుమని పిలిచి క్యాబిన్ డోరు మూసి,
ఉద్యోగమో, ప్రమోషనో, ఇద్దుమని, ఆశచూపి
పెద్దలు జేతురు రేవు, నేనేమి జెప్పుదు నయ్యా!

'పావురాలు'

వరం

రేప్ జరిగెనని జెతురు ఆందోళనలు
మంద లింతురు నేరస్థులను అధికారులు
మంధహాసం జేతురు అధికార, హోదాలు గలవారు
మాసి పోషను ఇక, పాపపు రేప్ కేసులు మామూలై

చెప్పుకో బోతె చేతురు రేప్
సహాయము జేసి జేతురు రేప్
చంపి వేతురు ఆడవారిని జేసి రేప్
ఏ దేవుడు పుట్టునో రేప్‌ల నరికట్టా

'పావురాలు'

ప్రేమ పర్వము

ప్రేమ జీవము ప్రేమ కరుణ ప్రేమ త్యాగము,
ప్రేమ నేర్పు, ప్రేమ ఓర్పు, ప్రేమ సౌశీల్యము,
ప్రేమ శాంతి, ప్రేమ అహింస ప్రేమ ప్రఖ్యాతి.
ప్రేమ సౌఖ్యం, ప్రేమ అమరం, ప్రేమయే. దైవం!

ప్రేమ నమ్మించదు ప్రేమ తీయదు గోతి
ప్రేమ కపట మాడదు ప్రేమ మోసగించదు
ప్రేమ కుండదు, భాష, ప్రాంత, కులమత భేదం,
ప్రేమామృతం, ప్రేమ యే స్వర్గం ప్రేమ యే దైవం!

సుఖము కోరికకై పెరిగి,
కోరిక స్వర్గమై బాసిల్లి,
ఆడ మగజిగట జింది,
కామం, చల్లారితే కాదు, ప్రేమా!

నేటి వ్యభిచారములన్ని, కాదు ప్రేమ
నేటి అస్లీల ప్రవర్తనలు కాదు ప్రేమ
బంధు సంబంధాల ముసుగులు కాదు ప్రేమ
ఈ మానవుల కామ లీలలన్ని కాదు ప్రేమ!

‘పావురాలు’

నేతి బీరకాయలో నెయ్యెంత ఉండునో,
సాని దాని పొందులో సౌఖ్యమంతె ఉండును
వేశ్య కౌగిల్లో దూరిన వంటె చెడినట్టె
నయము గాని రోగాగ్నిలో కాలిపోయినట్టె

భార్య నీకు ప్రేమ దేవత
నీదు రూపును నిలిపె మాత
ప్రియముగా జీవితాంతం చూచుకో,
దేవుడవై. బ్రతుకంత, బార్య, నాదరించు!

మంచి నీకు చేయు వారే బంధువులు
అమ్మనాన్నలు నీ కాత్మ బంధువులు
భార్యనీ బ్రతుకంత ప్రేమ బంధువు
కలిసి బ్రతికి ఉండు నీ జీవితమంత!

కార్మిక కర్షకుల శ్రమ యగతయు ప్రేమ
కులం, హాలం గళం, నల్లి, బల్లి, సుద్ధముక్క ప్రేమ
స్థేతస్కోపు, చేతి వృత్తులు, శ్రమలన్నియు ప్రేమ
ఆలుమగల వృతి ఫలం -మనం-జగం, ప్రేమ!

'పావురాలు'

సోదరత్వము చాటిన మహమ్మద్‌ది ప్రేమ
సర్వము వదులుకొన్న బుద్ధునిది ప్రేమ
సిలువపై రక్తం కార్చిన ఏసునిది ప్రేమ
గుండె గుండుం కిచ్చిన! ఇందిరమ్మది ప్రేమ!

ప్రేమ పరోపకారము, పరిమళపు చెక్క,
హింస, కోపమను-గొడ్డలి రంపములకు
కొట్టిన, నరికిన-అవి పరిమళమిచ్చును,
త్యాగ మూర్తు లెప్పుడు ప్రేమ స్వరూపులే!

పండితుడవైన సైన్సు నేర్చిన డాక్టరువైన,
పరులను నీవలె, నీవు గౌరవించుట
ఇల నేర్వకున్న రాదు నీకు విశ్వజన ప్రేమ,
నీ యొక్క మేధస్సున మౌఢ్య మాయ దొలగి!

ప్రేమతత్వం, సత్యం తెలిసిన మహనీయులు
ఏసు క్రీస్తు ప్రవక్త మహమ్మద్ బుద్ధుడు
సోక్రటీసు, గెలిలియో, గాంధీ ఇందిరమ్మ,
మత, అంధ విశ్వాసములకు హతులైరి!

దేవుడంటె నిరాకారుడేమి కాదు
దేవుడంటె ప్రేమ శాంతి స్వరూపుడు
ప్రేమ గలిగిన మానవుడె దేవుడు
ప్రేమ లేని మానవుడె దానవుడు!

విద్యా పర్వము

కాన్వేంట్ల విద్య మోజు కలవారలకుంది,
పాల పండ్లూడని పాపల బంధిఖానలివ్వి!
చదువు లమ్ము చిలుకకు పలుకు లమ్మునట్లు,
కాని, స్వార్థం, హోదా, దర్జా పెరిగి చచ్చులౌకికం!

'అమ్మ' అని పిలిస్తె చిన్న బోవు తల్లి
'మమ్మి' అని పిలిస్తె మందహాసం జేయు
పొరుగింటి పుల్ల కూర రుచి చదువునందు
ధనము హోద గల వారికె ఎక్కువ నేడు!

డబ్బు గలవారి పిల్లలకు విద్యవచ్చుననుట తప్పు,
కష్టపడి చదివిన అందరి కన్ని చదువు లబ్బు,
రాకుమారులు కాలేదు, ఏకలవ్యుడు అయ్యేను మేటి,
అబ్రహాం అంబేద్కర్లు స్వయం కృషిచే నేర్చిరి విద్యలు!

రాళ్ళు మోసియో, ఊళ్ళు వలియో
తల్లి దండ్రులు పిల్లలకు నేడు
చదివించిన నేర్పర్ విద్యలు
పిల్లలు చెడు చుండి రెందుకో!

'పావురాలు'

పరం

శ్రద్ధ ఏకాగ్రతయే విద్యకు పునాదిరాళ్ళు
అకుంఠిత దీక్ష తత్పరతయే నీ ఆచార్యులు
పట్టుదల తపోనిష్ఠతయె నీ పాఠ్య పుస్తకములు
మానసిక యాత్రలో శ్రమ లన్నియు డిగ్రీలు!

పెండ్లి కెందుకు జేతురయ్యా చాల తొందర
"వివాహం విద్యానాశే శోభనం సర్వనాశే"
అను చక్కని సామెత వినలేదా మీరు?
ముందు చదువు నేర్పించి సమర్థుల చేయుడి!

నిన్ను నన్ను సమాన మనవి కులము లెందుకు?
నీతి రీతి లేని నాగరికత లెందుకు?
బ్రతుకు బాట జూపని డిగ్రీ లెందుకు?
పెద్దల గౌరవించని విద్య లెందుకు?

అశాంతి హింసల కన్న శాంతి అహింసలు మిన్న
స్వార్థపరుడి కన్న మరి నిస్వార్థ పరుడు మిన్న
రాజకీయ నాయకుడి కన్న సంస్కర్త మిన్న
మత బోధకుడి కన్న ఉపాధ్యాయుడు మిన్న

'పావురాలు'

త్యాగ పర్వము

స్వంత లాభము జయులంతమాని
తోడు పడగ పొరుగు వారికి
దేశ ప్రజలకు గలుగు మేలు,
సౌఖ్య, ఖ్యాతి, సామరస్యములు నిండి!

నీవు పండితుడవైతే మంచిదే
నీవు చేయకు వర్గ ప్రయోజనము
నీవు మేధావి వైతె ఎంతో మంచిది
నీవు చేయి, సర్వజనులకు మేలు!

కుల మతములు లేనివారే మంచి పౌరులు
అన్నదమ్ములై బ్రతికిన వారె దేశభక్తులు
రాజ్యము పౌరుల కిచ్చు బహుమతి పాలనము
డెమక్రసి ఇచ్చునది ప్రగతి ప్రతిష్ఠలే!

వివేక ప్రియులాం సత్య తత్వ వేత్తలాం
శాంతి కాములాం అతి స్వార్థ రహితులాం
కాని కాలేము పరిపూర్ణ జ్ఞానులం
ప్రజల పాపాలు కడిగిని ఏసులం

'పావురాలు'

మనము త్యాగము చేయకుండ
సాధించ లేము దేశాభివృద్ధి
అమరజీవుల త్యాగ ఫలము
ప్రజలందరి కందించలేము!

సాటి వారి సౌఖ్యము కోరు వాడె దేవుడు
సాటి వారిని మోసగించని వాడు పుణ్యజీవి
సాటి వారి కన్న సుఖపడిన వాడు యోగి
అవసరం మించి కలిగి లేనివాడు త్యాగి!

ఆడ వారంత అందమైన పువ్వులందురు
మగ వారల మంత తుమ్మెదల మందురు
తామే పువ్వు పైన వ్రాలిన అప్పులేదందురు
వేరే తుమ్మెదలు వారి పువ్వుపై వ్రాల వచ్చునే

శాంతి కాముడవై సాగించు సంసారయాత్ర
స్వార్థము పదవి లేక చేయ్ ప్రజా సేవ,
కుల మతములు వీడి చేయ్ జగతి సేవ,
కపటం, ద్వేషం, స్వార్థం లేక కమ్ము దేవుడవు!

'పావురాలు'

ప్రకృతికి విరుద్ధమైన ప్రక్రియ చేయకు
పేదలకు విరుద్ధమైన స్వార్థ క్రియ చేయకు
మానవత కిరుద్ధమైన మత కార్యం చేయకు
పవిత్రత కిరుద్ధమైన పాపమేది చేయకు.



వీరి మొదటి కవిత సంపుటి
"రిజర్వేషన్ లెందుకు"


వీరి అముద్రిత రచనలు

రుద్రసేనా పాటలు

నూటొక్క సత్యము

ఫేల్ ఎందు కవుతారు?

అక్షర శక్తి



ముద్రణ : మల్లికార్జున ఫైన్ ఆర్ట్ కలర్ ప్రింటర్స్, హనుమకొండ. ✆ : 206